క్లుప్తంగా

నిర్మాణరంగ అభివృద్ధిలో న్యాక్ కీలకం

మాదాపూర్: శిక్షణతో బాటు ఉపాధి కల్పించడం తమ సంస్థ ప్రత్యేకత అని న్యాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్) డైరెక్టర్ జనరల్ కె.భిక్షపతి అన్నారు. మాదాపూర్‌లోని న్యాక్‌లో సోమవారం సంస్థ రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాక్ 25 సంవత్సరాలలో 4.75 లక్షల మంది యువతకు నిర్మాణ రంగంలో శిక్షణ ఇవ్వడమే కాకుండా వారికి ఉపాధి కల్పించినట్టు తెలిపారు. సంస్థ ఏర్పడి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. న్యాక్‌ను తొలి నిర్మాణరంగ విశ్వవిద్యాలయంగా మార్చాలనే ప్రతిపాదనలు ముఖ్యమంత్రి వద్ద ఉన్నాయని, త్వరలోనే యూనివర్శిటీగా అవతరించే అవకాశం అందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఐఐ చైర్మన్ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నిర్మాణరంగం అభివృద్ధిలో న్యాక్ తనవంతు పాత్రపోషిస్తుందన్నారు. ఉత్తమ సేవలందించిన 20 మంది ఉద్యోగులకు పురస్కారాలు అందజేశారు.

ఈపీటీఆర్ఐ - ఇక్ఫాయ్ ఒప్పందం

రాయదుర్గం: పరిశోధన రంగాలలో మరింతగా పరస్పరం సహకరించుకొని సంయుక్తంగా పని చేయాలని గచ్చిబౌలిలోని ఈపీటీఆర్ఐ (పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధనా సంస్థ),ఇక్ఫాయ్ యూనివర్శిటీ బిజినెస్ ఇంక్యుబేటర్ (ది ఇక్ఫాయ్ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కౌన్సిల్)తో ఒక అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంపై సోమవారం ఈపీటీఆర్ఐ డైరెక్టర్ జనరల్ వాణిప్రసాద్, ఇక్ఫాయ్ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎల్ ఎస్ గణేష్ సంతకాలు చేశారు.ఈ సందర్భంగా వాణిప్రసాద్ మాట్లాడుతూ వాతావరణ మార్పు, నీటి వనరుల నిర్వహణ, పర్యావరణ ప్రభావ అంచనా, సహజ వనరుల స్థిరమైన ఉపయోగం కోసం వ్యర్థాల నిర్వహణ మొదలైన రంగాలలో కలసి పనిచేయాలని నిర్ణయించామన్నారు. ఇక్ఫాయ్ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎల్‌ఎస్ గణేష్ మాట్లాడుతూ పర్యావరణ చట్టం, న్యాయంలో ఈపీటీఆర్ఐ ఐసీఎఫ్ఏఐ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇంక్యుబేషన్ మేనేజర్ డా.భీమ్‌రెడ్డి, ఇక్ఫాయ్ అధికారులు లోకేశ్వరి, చంద్రకళ,ఈపీటీఆర్ఐ డబ్ల్యూ ఆర్‌సీ మెడ్ మధు చంద్రిక, ఎయిర్ ఎక్స్‌పర్ట్ రైసుద్దీన్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



మోతీనగర్: ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ బంజారా హిల్స్ శాఖ అధ్యక్షుడు కేలా వెంకట్‌రావు పేర్కొన్నారు. సోమవారం అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానందనగర్ రోడ్డు నం.1లో లయన్స్‌క్లబ్, మాగ్నస్ డయాగ్నస్టిక్ సెంటర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, దంత, నేత్ర వైద్యాలతో పాటు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు.

◆ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి కాసుల శ్రీకాంత్, సత్యం గంగపుత్ర, ఆదినారాయణ, రమేష్, మోహన్, సురేష్, రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ నగదు అందజేత



అధికారులను సన్మానిస్తున్న సీనియర్ సిటిజన్స్ సభ్యులు

మూసాపేట: భరత్‌నగర్‌కాలనీలోని సీనియర్ సిటిజన్ భవనానికి ప్రతి నెలా రావాల్సిన పెండింగ్ నగదును సోమవారం ప్రాజెక్టు ఆఫీసర్ ఇంద్రసేన, ఇందిర అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు మాణిక్‌రెడ్డి అధికారులను సన్మానించి ప్రతి నెలా సహాయం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు నివాళి



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో సోమవారం పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్‌దయాల్ చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పూలమాలలు నివాళులర్పించారు.

ఓం గం గణపతయే నమో నమః

కూకట్‌పల్లి: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పలువురు నాయకులు గణేష్ మండపాల్లోని గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన అన్నదానం వేడుకల్లో పాల్గొన్నారు. గణేష్ లడ్డూ వేలం పాటల్లో లడ్డూలను లక్షల్లో పాడుకుంటూ భక్తిని చాటుకుంటున్నారు. పలు అపార్టుమెంట్‌లలో లడ్డూ వేలం పాటను నిర్వహించారు. అనంతరం కోలాహలంగా పాల్గొన్న యువకులు, యువతులు కేరింతల నడుమ ఉట్టి కొట్టి, స్వామివారి ఊరేగింపుల్లో పాల్గొంటున్నారు.

లడ్డూ వేలం పాటలు...

కూకట్‌పల్లి నియోజకవర్గంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీశ్రీనివాస అభయ ఆంజనేయస్వామి దేవస్థానంలో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో 1లక్ష 30 వేల 116 రూపాయలకు అట్లూ ప్రవీణ్ దక్కించుకున్నారు.

◆ ఓల్డ్ బాలాజీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూను వేలం పాటలో 1లక్ష 20 వేల రూపాయలకు పలుసా స్వరూపా, లాలయ్య గౌడ్ కుటుంబ సభ్యులు దక్కించుకున్నారు.

◆ అదే విధంగా కూకట్‌పల్లిలోని దేవిస్థాన హోమ్స్ అపార్టుమెంట్‌లో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో దేవిస్థాన హోమ్స్ విల్లా 85 నివాసి, ప్రముఖ వ్యాపార వేత్త కళ్యాణ్ 7లక్షల 5 వేల రూపాయలకు లడ్డూను దక్కించుకున్నారు.



ప్రశాంత్‌నగర్‌లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయంలో వినాయక నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తదితరులు




వినాయక మండపంలో ఏకదంతుడి పూజల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు తదితరులు



మూసాపేటలో వినాయక మండపంలో పూజల్లో పాల్గొన్న స్థానికులు



రెయిన్‌బో విస్టాస్ అపార్టుమెంట్‌లో అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, అపార్టుమెంట్ వాసులు



హంస వాహనంపై లక్ష్మీగణపతి స్వామి



వినాయక మండపంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బాబూరావు తదితరులు



వినాయక మండపంలో చిత్తారమ్మ నగర్‌లో ప్రగతి యూత్ అసోసియేషన్ సభ్యులు



మూసాపేటలో శ్రీరేణుకా యూత్ అసోసియేషన్ గణనాథుడిని దర్శించుకున్న శ్రావణ్‌కుమార్



కేపీహెచ్‌బీ 3వ ఫేజులో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



హస్మత్‌పేటలో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలు చేస్తున్న టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి



హస్మత్‌పేట ఎస్సీ బస్తీలోని వినాయక మండపం వద్ద అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్



మోతీనగర్ హనుమాన్ దేవాలయంలోని గణనాథుడికి పూజలు చేసిన కార్పొరేటర్ మహేందర్ తదితరులు



వినాయకుడికి పూజలు చేసిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



రామకృష్ణ వీధిలో జరిగిన పూజలో అధ్యక్షుడు పురేందర్‌రెడ్డి, కార్యదర్శి రామచంద్రరావు



శ్రీశ్రీనివాస అభయ ఆంజనేయస్వామి దేవస్థానంలో పాల్గొన్న భక్తులు



ఓల్డ్ బాలాజీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లడ్డూను దక్కించుకున్న పలుసా స్వరూపా, లాలయ్య గౌడ్



దేవిస్థాన హోమ్స్ అపార్టుమెంట్‌లో లడ్డూను దక్కించుకున్న ఓ కుటుంబం



గణేశ్ పూజలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

నేచర్ ఇన్‌స్పైర్డ్ కెమిస్ట్రీ అండ్ ఇంజినీరింగ్‌పై సెమినార్



జేఎన్‌టీయూహెచ్‌లో జరిగిన సెమినార్‌లో మాట్లాడుతున్న వీసీ ప్రొ. కట్టానరసింహారెడ్డి

బాలానగర్: జేఎన్‌టీయూహెచ్‌లో కెమికల్ సైన్స్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో సోమవారం 'నేచర్ ఇన్‌స్పైర్డ్ కెమిస్ట్రీ అండ్ ఇంజినీరింగ్' రెండు రోజుల సెమినార్ సోమవారం ప్రారంభమైంది. యూనివర్సిటీ క్యాంపస్‌లో సెమినార్‌ని సెంటర్ ఫర్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో, కెమికల్ సైన్స్ డిపార్టుమెంట్ ప్రధాన ఆచార్యులు డా. ఏ జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా వైస్‌చాన్సలర్ ప్రొ. కట్టా నరసింహారెడ్డి, విశిష్ట అతిథిగా డా. శ్రీవారి చంద్రశేఖర్, ప్రొ. గోవర్ధన్, ప్రొ. జీవీ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

◆ ఈ సందర్భంగా వీసీ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. జేఎన్‌టీయూలో బహుళ క్రమశిక్షణా విభాగాలను ఏర్పాటు చేయాలన్నది తన సంకల్పమన్నారు. యూనివర్సిటీలో ఇంజినీరింగ్‌తో పాటు అన్ని రకాల కోర్సులు అందుబాటులో ఉంటే మంచిదన్నారు. అందుకు తగిన విధంగా అధునాతన, ఆధునిక సౌకర్యాలు కల్పిస్తూ భవన నిర్మాణం చేస్తున్నామన్నారు. కొన్ని దేశాల్లో ప్రజలు ప్రోటీన్స్ అనే పౌష్టికాహారం లేక అక్కడ చిన్నారులు, పెద్దలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించాలన్నారు.

◆ రసాయన ప్రయోగశాలల్లో విషపూరితం లేకుండా ఉండే విధంగా అనేక కొత్త ప్రయోగాలు చేయాలని తన ఆశ అని అన్నారు. ఈ ఆలోచనను నేటి తరం యువత గమనించి మీ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ. జయశ్రీ రాసిన టెస్ట్ బుక్ ఫర్ ఇంజినీరింగ్ కెమిస్ట్రీ పుస్తకాన్ని వీసీ ప్రొ. కట్టా నరసింహారెడ్డి, ప్రముఖ విద్యావేత్త మాజీ ప్రొఫెసర్ శ్రీవారి చంద్రశేఖర్ ఆవిష్కరించి డా. జయశ్రీని అభినందించారు.

ఘనంగా జాతీయ పోషకాహార మాసం

మూసాపేట: జింకలవాడ అంగన్‌వాడీ సెంటర్‌లో జాతీయ పోషకాహార మాసం పురస్కరించుకొని గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై, చిరుధాన్యాల ఉపయోగాలపై సర్కిల్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్యమ్మ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు శ్రీమంతం, శిశువులకు అన్నప్రాశన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సమతానగర్,సంక్షేమ సంఘం అధ్యక్షుడు సతీష్‌గౌడ్ పాల్గొని పోషకాహార ప్రాముఖ్యతని ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో స్థానిక నాయకుడు రాములు, అంగన్‌వాడీ టీచర్లు అన్నపూర్ణ, స్వప్న, హేమలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.



పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్యమ్మ

ఔట్‌లెట్ సమస్యను పరిష్కరించాలి

• కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ రాంనరేష్‌నగర్‌లోని ఔట్‌లెట్ సమస్యపై కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు సోమవారం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాంనరేష్‌నగర్, హైదర్‌నగర్ ఔట్‌లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామన్నారు. ఔట్‌లెట్ సరిగా లేకపోవడంతో వర్షాకాలంలో చెరువు నిండి లోతట్టు ప్రాంతాలలోని కాలనీలు ముంపుకు గురవుతున్నాయన్నారు. దీనికి శాశ్వత పరిష్కారంగా ఔట్‌లెట్ సమస్యను త్వరగా పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను కోరారు. అదే విధంగా ముంపు సమస్య పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏఈ రాజీవ్, మేనేజర్ ప్రశాంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేదవ్, డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్, కాలనీవాసులు నక్క శ్రీనివాస్, వెంకటయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



రాంనరేష్‌నగర్‌లో ఔట్‌లెట్ సమస్యను అధికారులతో పరిశీలిస్తున్న కార్పొరేటర్

నృత్య నీరాజనం.. కళాకారులకు సన్మానం



భారత్‌వికాస్ పరిషత్ సౌజన్యంతో, శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య నీరాజనంలో పాల్గొన్న రఘుబాబు

కూకట్‌పల్లి: భారతీయ సనాతన సంస్కృతి సంప్రదాయ నృత్యాలతోనే ప్రాచుర్యం పొందుతున్నాయని... దానిని విశ్వవ్యాప్తి చేస్తున్న కళాకారులు ధన్యులని ప్రముఖ సినీ నటులు రఘుబాబు అన్నారు. భారత్ వికాస్ పరిషత్ సౌజన్యంతో శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినాయక చవితి నవ రాత్రులను పురస్కరించుకొని నృత్య నీరాజన కార్యక్రమం నిర్వహించారు. యువ కళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సినీనటులు రఘుబాబు, ఉత్తేజ్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను సన్మానించారు. నృత్య గురువు రఘువాణి సుందరి పర్యవేక్షణలో శ్రీవాణి నృత్య నికేతన్ విద్యార్థినులు నృత్యం, థిల్లాన వంటివి ప్రదర్శించారు. పాలపర్తి సంధ్యారాణి, రఘుశ్రీ మోహన్ కృష్ణలు సభా సమన్వయం గావించారు.

నియోజకవర్గాన్ని రూ.వేల కోట్లతో అభివృద్ధి చేశాం

• ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: ఓల్డ్‌బోయిన్‌పల్లి నుంచి మొదలు పెట్టిన పాదయాత్ర ప్రస్తుతం కేపీహెచ్‌బీ డివిజన్ వరకు కొనసాగుతోందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. 42వ రోజు పాదయాత్రలో భాగంగా సోమవారం కేపీహెచ్‌బీ డివిజన్‌లో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా సర్దార్ పటేల్‌నగర్‌లో రూ.45లక్షలు, 9వ ఫేజులో రూ.కోటి, భగత్‌సింగ్‌నగర్‌లో రూ.65లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం వచ్చాక కూకట్‌పల్లి నియోజకవర్గంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. పాదయాత్రలో ప్రజలు తనకు నీరాజనం పలుకుతున్నారని అన్నారు. తన పాదయాత్రలో చిన్న చిన్న సమస్యలను స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చారని వాటిని కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరిస్తున్నానని తెలిపారు. రూ.150 కోట్లతో డ్రైనేజీ, రోడ్డు సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ఎదురులేదని అన్నారు.

◆ ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లోని హరిజనబస్తీ కమ్యూనిటీహాల్ దగ్గర రూ.30లక్షలతో సీసీరోడ్డు, భవానీనగర్‌లో రూ.19.50లక్షలతో సీసీ రోడ్డు, కోయబస్తీ రూ.28.60 లక్షలతో సీసీరోడ్డు, దక్కల బస్తీలో రూ. 15.20 లక్షలతో సీసీ రోడ్డు, అంజయ్యనగర్ కమ్యూనిటీ హాల్ రూ. 8.40 లక్షలు సీసీ రోడ్డు, అంజయ్యనగర్ (మజీద్) దగ్గర రూ. 4.80 లక్షల సీసీ రోడ్డు, అబ్రహార్ నగర్ రూ. 31 లక్షల సీసీ రోడ్డు పనులకు సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్‌గౌడ్, బల్వంత్‌రెడ్డి, కర్రె జంగయ్య, మక్కాల నర్సింగ్‌రావు, సయ్యద్ ఏజాజ్, ఇర్ఫాన్, మేకల హరినాథ్, లలితా, బుర్రి యాదగిరి, జహంగీర్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.





కేపీహెచ్‌బీ డివిజన్‌లో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు



ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్